# పాండిత్యం

## సుబ్బానధాన్లు గారికి

అయ్యా,

మీ విమర్శ చూశాను. నేను పండితుణ్ణికాదనీ, అందువల్ల నా వ్రాతలకు విలువలేదనీ, మీరువ్రాశారు.

రైట్, బాగానేవుంది.

కాని మీ రే యే పుస్తకాలు చదివారు? తెలుగులో ఇరవై పుస్తకాలూ, సంస్కృతంలో పది పుస్తకాలేగా! అంటే ఆరు నెల్ల చదువన్నమాట!

తెలుగులో మీరు చదివినన్ని పుస్తకాలు నేనూ చదివాను. అయితే మీరేమో మీటింగుల్లో పద్యాలు కోట్ చేసే దృష్టితో చదివారు; నేనేమో భావం గ్రహించాలనే ఉద్దేశంతో చదివాను. ఇక సంస్కృతం అంటారా?

సంస్కృతం నేను చదవనిమాటనిజమే! కాని పరభాషఅయిన సంస్కృతంలో మీరు పదిపుస్తకాలు చదివితే, పరభాష అయిన ఇంగ్లీషులో నేను నాలుగు వందల పుస్తకాలు చదివాను. నాకింకా ఇంగ్లీషులో కొన్నివందల పుస్తకాలు చదివే అవకాశంవుంది. మీకు సంస్కృతంలో ఆ అవకాశంలేదు.

కనక చూడగా చూడగా మీకంటె నే నే పెద్దపండితుణ్ణి....

శలవు.

—రామారావు

—o—